**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 31.10.2018.**

## పదవీవిరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన నలుగురు పోలీస్ సిబ్బందికి వీడ్కోళ్ళ అభినందన సభ ది.31.10.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ పొందిన **(1) ఎస్ఐ శ్రీ సి.హెచ్.సూర్యచంద్రరావు (వి.ఆర్), (2) అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ పి.ఎల్.చంద్రమౌళి (నెం.813), (3) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో ఏ.ఆర్.హెచ్.సి.గా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.వి.బాపూజీ (నెం.929) మరియు (4) సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో ఏ.ఆర్.హెచ్.సి.గా విధులు నిర్వహిస్తున్న శ్రీ అబ్దుల్ రషీద్ (నెం.877)**లను పోలీస్ కమిషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు అభినందించడం జరిగింది.

వీడ్కోళ్ళ అభినందన కార్యక్రమంలో విజయవాడ నగర క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు మరియు విజయవాడ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్.సోమయ్య మరియు సంఘ సభ్యులు, పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --